క్లుప్తంగా

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కనిగిరి రూరల్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ దమ్ము వెంకటయ్య అన్నారు. మండలంలోని ఏరువారిపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఉచితంగా మినీ కిట్స్ కంది విత్తనాలను సర్పంచ్ దమ్ము వెంకటయ్య చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను, రాయితీలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్బీకేకు 4 క్వింటాళ్లు వచ్చినట్లు చెప్పారు. ఎంపీఈఓ ధనలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

నేడు కారుమంచిలో జగనన్న సురక్ష

టంగుటూరు: మండలంలోని కారుమంచి సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రత్నజ్యోతి తెలిపారు. వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా అందించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పొన్నలూరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మండలంలోని బొట్ల గూడూరు సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి జరుగుతుంది. ఈమేరకు ఎంపీడీవో వి.శ్రీనివాసులు తెలిపారు.

వైఎస్సార్ బీమా పేదలకు వరం



బీమా నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: వైఎస్సార్ బీమా పథకం పేద వర్గాల పాలిట వరం లాంటిదని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 15వ వార్డు ఎస్సీ పాలెంలో అనారోగ్యంతో ఎం. ఆంతోనమ్మ మరణించింది. మృతురాలి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా రూ. 10 వేల నగదును గురువారం చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్ మాణిక్యరావు చేతుల మీదుగా అందచేశారు. కోఆప్షన్ సభ్యుడు జి. అబ్రహం లింకన్, వెల్ఫేర్ అధికారి బాలకృష్ణ, వలంటీర్ భారతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు



వార్డులో పర్యటిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: మున్సిపల్ రహదారులను, డ్రైనేజీ కాలువలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. పట్టణంలోని చింతలపాలెంలో గురువారం కౌన్సిలర్ దేవరాజ్‌తో కలిసి పర్యటించారు. చింతలపాలెంలో డ్రైనేజీలు ఆక్రమణల వలన మురికినీటి కాలువల్లో నిలిచి పోతాయన్నారు. మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

38 పొగాకు బేళ్లు తిరస్కరణ



వేలంలో పాల్గొన్న వ్యాపారులు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం జరిగిన వేలంలో 38 పొగాకు బేళ్లను వ్యాపారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. జమ్ములపాలెం, తుమాడు గ్రామాల రైతులు 779 బేళ్లను వేలానికి ఉంచగా వాటిలో 741 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.245, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.227.33 పలికింది. వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కనిగిరి రూరల్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా మారడంతో ఒంగోలుకు తరలించిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. కనిగిరి నక్కల తిప్పకు చెందిన పాస్టర్లు భాస్కర్, జోసఫ్ సిద్ధార్థలు పొదిలి నుంచి బైక్ పై కనిగిరికి వస్తున్నారు. ఈ క్రమంలో కనిగిరి సమీపంలోని కాశిరెడ్డి కాలనీ సమీపంలో గేదెలు అడ్డురావడంతో వాటిని తప్పించబోయి కింద పడ్డారు. భాస్కర్‌కు స్వల్ప గాయాలు కాగా, జోసఫ్‌కు తలకు బలమైన గాయమై, రక్తస్రావం జరిగింది. క్షతగాత్రుడు జోసఫ్‌ను స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

ప్రజల ఇంటి వద్దకే ఉచిత సేవలు



పూరేటి పల్లిలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



వలేటివారిపాలెం: పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ భారతి

గుడ్లూరు: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు విలువైన సేవలు అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష పథకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని, 11 రకాల సేవలకు సంబంధించి ఉచితంగా సర్టిఫికెట్లు అందిస్తున్నారని ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. పూరేటి పల్లిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ పథకం ఉద్దేశం అన్నారు. అనంతరం 368 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రసేన్, ఎంపీపీ పులిరమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, సర్పంచ్ కొండమ్మ, వైస్ ఎంపీపీ జి. వరలక్ష్మమ్మ, డీటీ బ్రహ్మయ్య, ఏఓ రవికుమార్ పాల్గొన్నారు. అలాగే అమ్మవారి పాలెంలో తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష గ్రామ సభలో 256 మందికి అందించారు.

ఉలవపాడు: జగనన్న సురక్ష తో ఎన్నో లాభాలున్నాయని ఎంపీడీఓ చెంచమ్మ, తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. గురువారం మన్నేటికోట, ఆత్మకూరులో సర్టిఫికెట్లు అందించారు. మండల జెసీఎస్ కన్వీనర్ ధనకోటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు వెంకటరామిరెడ్డి తోపాటు సచివాలయ సిబ్బంది, గృహసారథులు పాల్గొన్నారు.

లింగసముద్రం: అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నట్లు ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య అన్నారు. గురువారం లింగసముద్రం-1 సచివాలయంలో 1033 మందికి, లింగసముద్రం -2 సచివాలయంలో 840 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీడీఓ శేషుబాబు, జేసీఎస్ కన్వీనర్ వి.క్రిష్టారెడ్డి, కన్వీనర్ పి.తిరపతిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు, సర్పంచ్ పులి పెదరాఘవులు, ఎంపీటీసి దగ్గు వెంకటేశ్వర్లు, గృహసారథులు ఉప్పతి బాబు, మైల కేశవ రావు, ఏఈ సాగర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



సర్టిఫికెట్ల అందజేస్తున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి

జగనన్న సురక్షతో ఇంటి ముందుకే సేవలు

కందుకూరు రూరల్: జగనన్న సురక్షతో ప్రజల ఇంటి వద్దకే వెళ్లి సేవలందిస్తున్నట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. కొండముడుసుపాలెం గ్రామంలో గురువారం సర్టిఫికెట్లు అందించారు.1900 సంవత్సరంలో బ్రిటీష్ వారు భూములను సర్వే చేసే సమయంలో భూమి యాజమానులు ఇళ్ల వద్ద లేకపోవడం, వారు బతుకుదెరువు కోసం వలసలు వెళ్లడం వల్ల ఆ భూమి ఆ భూములు ఎవరి పేరు మీద రాయాలో తెలియకా ఆ రికార్డులో చుక్కలు పెట్టేవారన్నారు. ఆ భూములే ప్రస్తుతం చుక్కల భూములుగా చెప్తున్నారని తెలిపారు. 123 ఏళ్ల తర్వాత ఆ భూములు పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోకున్నారన్నారు. ఎంపీపీ ఇంటూరి సుశీల, జెడ్పీటీసీ తొట్టెంపూడి అన సూర్య, తహసీల్దార్ మంజునాథ్ రెడ్డి, ఎంపీడీఓ పి.విజయశేఖర్, ఏఓ వి.రాము, తదితరుల పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: అర్హులందరికీ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ భారతి అన్నారు. మండలంలోని శాఖవరం గ్రామంలో సర్పంచ్ గడ్డం భవాని అధ్వర్యంలో, నూకవరం గ్రామంలో సర్పంచ్ దాచర్ల శాంతమ్మ అధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్, తహసీల్దార్ సుందరమ్మ, డీటీ హుసేనయ్య, ఆర్ఐ నరసయ్య, ఈఓఆర్డీ సుమంత్, ఏఓ హేమంత్ భరత్‌కుమార్, ఎంపీపీ మౌనిక, ఎంపీటీసీ వడ్లమూడి జయమ్మ, వడ్లమూడి రమేష్, గడ్డం మాధవరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వెలిగండ్ల: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. హుస్సేన్‌పురం, మొగళ్లూరులో గురువారం పర్యటించారు. హుస్సేన్‌పురం, మొగళ్లూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష జరుగుతుందన్నారు.



ఆత్మకూరులో సర్టిఫికెట్లు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



హుస్సేన్‌పురంలో సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుకుమార్



లింగసముద్రంలో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య

ట్రిపుల్ ఐటీకి విద్యార్థినుల ఎంపిక



సీహెచ్ హన్సిక



జి.సౌమ్య



గుడ్లూరు ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినులు

లింగసముద్రం: మండలంలోని వీఆర్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023 మార్చిలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థినులకు నూజివీడు, ఒంగోలు ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో సీట్లు వచ్చినట్లు హెచ్‌ఎం ఎస్.ఇందిర గురువారం తెలిపారు. పాఠశాలలో మొదటి ర్యాంక్ సాధించిన గల్లా సౌమ్యకు నూజివీడు, రెండో ర్యాంక్ సాధించిన చెరుకూరి హన్సికకు ఒంగోలు ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీట్లు సాధించారన్నారు. ఉపాధ్యాయులు అభినందించారు.

గుడ్లూరు: మండలంలోని బసిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నరాల జ్యోత్స్న, ఇడింపల్లి మహాలక్ష్మి గురువారం విడుదల చేసిన ఆర్‌జీయూకేటీ కళాశాలలో ట్రిపుల్ ఐటీకి ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. నరాల జ్యోత్స్న 560 మార్కులు, మహాలక్ష్మి 550 మార్కులను పదో తరగతిలో సాధించారు. ఇద్దరు విద్యార్థినిలు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఎంఈఓ గోవర్ధన్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విధి నిర్వహణలో అలసత్వం తగదు

హనుమంతునిపాడు: ప్రభుత్వ సేవలు అందించడంలో అధికాలు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి, కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సర్వీసులు సక్రమంగా అమలు చేయాలన్నారు. తహసీల్దార్ ఎస్.హరిబాబు, వీవోఆర్డీ షేక్ షెరీఫ్, హౌసింగ్ ఏఈ కొండయ్య ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



పాఠశాలకు సౌండ్ సిస్టం అందిస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు

పీసీపల్లి: మండల పరిధిలోని దివాకరపురం పాఠశాలోని విద్యార్థులకు ఉపాధ్యాయుడు కోటపాటి తిరుపతయ్య పలకలు, పుస్తకాలు అందజేశారు. అనంతరం పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న వెంకటేశ్వర్లు పాఠశాలకు రూ. 5 వేల విలువ చేసే సౌండ్ సిస్టం అందించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లును సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఎంఈఓ -1 సంజీవ్, ఎంఈఓ-2 ఆర్. శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ అరుణ, ఉపాధ్యాయులు శ్రీవేణి, గ్రామస్తులున్నారు.

సక్రమంగా మెనూ అమలు చేయండి

హనుమంతునిపాడు: జగనన్న గోరు ముద్దల పథకంలో భాగం పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మెనూ అమలుతో పాటు భోజనం రుచికరంగా వండి అందించాలని కుకింగ్ ఏజెన్సీలకు కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్‌బాబు సూచించారు. గురువారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో మెనూ పరిశీలంచారు. భోజనం రుచిగా ఉందాని తిని రుచి చూశాడు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న కాంప్లెక్స్ చైర్మన్

రేపటి నుంచి డివిజన్ స్థాయి షటిల్ పోటీలు

త్రిపురాంతకం: మార్కాపురం డివిజన్ స్థాయి షటిల్ పోటీలు శనివారం సాయంత్రం ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక బీటీఆర్‌సీ ఇండోర్ స్టేడియంలో పోటీలు జరగనున్నాయి. వినుకొండ క్రీడాకారులకు ప్రత్యేక ఆహ్వానం ఉన్నట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 8328245662, 8555941840 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- సినీ హీరో బూచేపల్లి కమలాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహణ
- 2,400 మంది రోగులు హాజరు
- వారిలో 973 మందికి కంటి ఆపరేషన్లకు సిఫార్సు
- అన్నదానానికి 7 వేల మంది హాజరు



కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

చీమకుర్తి: సినీ హీరో బూచేపల్లి కమలాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బూచేపల్లి కల్యాణ మండపంలో బూచేపల్లి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఏర్పాటు చేసిన ఈ వైద్యశిబిరాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. కమలాకర్ రెడ్డి సోదరుడు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు కంటి వైద్యశిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ కమలాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో ఆపరేషన్లు అవసరమైన వారందరినీ పెదకాకానికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించి మళ్లీ చీమకుర్తి తీసుకొచ్చి వదిలిపెడతామని బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారిని బ్యాచ్‌ల వారీగా ప్రత్యేకంగా బస్సులలో పెదకాకాని ఆస్పత్రికి తీసుకెళ్లనున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ బూచేపల్లి ట్రస్ట్ తరఫున నిర్వాహకులు జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలకు పెట్టింది పేరు బూచేపల్లి కుటుంబం అని ఎమ్మెల్యే టీజేఆర్ కొనియాడారు. బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి సతీమణి నందిని కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. చీమకుర్తి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి 2,400 మంది కంటి రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 973 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారించారు. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిని దశల వారీగా పెద కాకాని ఆస్పత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించనున్నట్లు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆపరేషన్లు అవసరం లేని వారికి ఉచితంగా అవసరమైన మందులు అందించారు. కమలాకర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో చీమకుర్తి మండలంలోని అన్ని గ్రామాల నుంచి 7 వేల మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. వైద్యశిబిరం ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ రూరల్ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి పట్టణ కన్వీనర్ క్రిష్ణిపాటి శేఖరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గోగినేని వెంకటేశ్వర్లు స్థానిక డాక్టర్లు బీ జవహర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

108లో సుఖప్రసవం

వెలిగండ్ల: మండలంలోని సూదనగుంట్లకు చెందిన శ్రావణి 108 వాహనంలో సుఖ ప్రసవం అయింది. రెండో కాన్పు నిమిత్తం పురటినొప్పులు రావడంతో ఆమె బంధువులు గురువారం 108 వాహనానికి ఫోన్ చేశారు. అందుబాటులో ఉన్న హనుమంతునిపాడు 108 వాహనం సూదనగుంట్ల గ్రామానికి వెళ్లి శ్రావణిని కనిగిరికి తీసుకువెళ్తుండగా మార్గ మధ్యంలో నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ విజయ్, పైలెట్ సాగర్‌లు శ్రావణికి కాన్పు చేశారు.



బిడ్డను ప్రసవించిన శ్రావణి

వలంటీర్లకు వందనం

హైదరాబాద్ వచ్చి పింఛన్ ఇచ్చాడు



వలేటివారిపాలెం: మా సొంత ఊరు వలేటివారిపాలెం, నెల్లూరు జిల్లా. చాలా కాలం నుంచి నా కాళ్లకు ఇబ్బందిగా ఉండడంతో హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కాళ్ళకు ఆపరేషన్ చేయించుకొన్నాను. అక్కడ నా కుమారుడు దగ్గర ఉన్న సమయంలో మా వలంటీర్ గోళ్ల సతీష్‌యాదవ్ వలేటివారిపాలెం నుంచి తన సొంత ఖర్చుతో హైదరాబాద్‌కు వచ్చి నా పింఛన్ డబ్బు అందజేశాడు. ఆ సమయంలో వలంటీరుకు చార్జి కోసం కొంత నగదు ఇవ్వడానికి ప్రయత్నించగా మా తిరస్కరించి నువ్వు నా తల్లి లాంటి దానివి నీ దగ్గర డబ్బులు తీసుకోవడం సబవు కాదు, నాకు జగనన్న జీతం ఇస్తున్నాడని చెప్పాడు.

వరదల్లో వలంటీర్లు ప్రాణాలు తెగించి సేవలు చేశారు



వరద సమయంలో కాపలా ఉన్న వలంటీర్ నాగరాజు

ఉలవపాడు: కొల్లూరుపాడు గ్రామానికి చెందిన వలంటీర్లు దాసరినాగరాజు, దాసరిసింహాద్రి వరదల సమయంలో కొల్లూరుపాడు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కాపలా ఉండి మనుషులను దాటిస్తూ ఎంతో సేవలు చేశారు. 2021 నవంబరు 30న రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి దిగువకు నీరు విడుదల చేయడంతో కొల్లూరుపాడు-ఉలవపాడు మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సమయంలో వలంటీర్లు రాత్రివేళ కాపలా ఉండి ఎవరూ రానివ్వకుండా చూడడమే కాకుండా పగలు తాళ్లు ఏర్పాటు చేసి ప్రజలను దాటించారు. ఇలా సేవలు చేసిన విషయం కొల్లూరుపాడు గ్రామస్తులు కోటేశ్వరరావు, రమణయ్య , శ్రీనివాసులు గుర్తు చేసుకున్నారు. ఇలా సేవలు చేస్తున్న వలంటీర్లపై దుష్ప్రచారం మంచిది కాదన్నారు.

రూ.4 వేల సరుకులు కొనిచ్చింది



బాలయేసు కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేస్తున్న గ్రామ వలంటీర్ కాసా నవీన

దివ్యాంగుడినైన నేను ఇటుక బట్టీల వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నా. కొద్ది రోజుల క్రితం కాలిపై గడ్డ రావడంతో ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నా. నేను పనికి వెళ్లకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. నా దుస్థితిని గమనించిన మా వలంటీర్ కాసా నవీన తన తోటి వలంటీర్ల సహకారంతో సుమారు 4 వేల రూపాయలు విరాళంగా సేకరించి ఆ సొమ్ముతో నిత్యావసర వస్తువులు కొని నా కుటుంబాన్ని ఆదుకుంది. వలంటీర్లపై అన్యాయంగా నిందలు మోపడం మంచిది కాదు.

– తలపల బాలయేసు, సుందర్‌నగర్, సింగరాయకొండ

నిస్వార్థంగా పని చేస్తోంది



నేను క్యాన్సర్‌తో బాధపడుతున్నా. వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో ఓ ఆస్పత్రికి వెళ్లా. ఆ సమయంలో మా వలంటీర్ కుర్రా అశోక్‌రాణి హైదరాబాద్ వచ్చి నాకు రావాల్సిన రూ.5 వేల క్యాన్సర్ పింఛన్ ఇచ్చింది. చికిత్స అనంతరం నా కూతురు దగ్గర వినుకొండలో ఉంటే.. అక్కడికి కూడా వచ్చి పింఛను ఇచ్చింది. ఇలా నిస్వార్థంగా సేవ చేసే వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటందుర్మార్గం.

– మల్లవరపు జయమ్మ (క్యాన్సర్ పేషెంట్)

డిగ్రీ కోర్సుల ప్రవేశాల గడువు పెంచాలి



ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయ డీన్‌కు వినతి పత్రం అందిస్తున్న ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు

ఒంగోలు సబర్బన్: జిల్లాలో నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాలల్లో కోర్సుల ప్రవేశాల గడువు పెంచాలని జిల్లా ప్రైవేట లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ డి.వెంకటేశ్వర రెడ్డిని ఆయన ఛాంబర్‌లో గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. డీన్‌తో మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీతో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల గడువు ముగిసిందన్నారు. అయితే జిల్లాలో ఇంకా సగం కూడా సీట్లు భర్తీ కాలేదని గడువును పెంచాలని కోరారు. జిల్లాలోని అన్ని బీఈడీ కాలేజీలు విశ్వవిద్యాలయానికి అనుబంధం కావటం మంచి పరిణామమన్నారు. తద్వారా యూనివర్శిటీ బలోపేతానికి తోడ్పాటు అందించారన్నారు. డీన్‌ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ విద్యావంతుల వేదిక కన్వీనర్ డాక్టర్ నూకతోటి రవికుమార్, అసోసియేషన్ నాయకులు ధారా మోహన్ రావు, వి.బ్రహ్మయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.